

### ఆత్మస్తుతి.. పరనిందల బడ్జెట్

వార్షిక బడ్జెట్ అంతా ఆత్మస్తుతి.. పరనిందలు తప్పా.. ఏమీ లేదు. బడ్జెట్‌ను పరిశీలిస్తే పరిపాలన చేతగాక పలాయన వాదం ఎంచుకున్నట్టు ఉన్నది. బీసీలకు యేటా రూ.20 వేల కోట్లు ఇస్తామని కామారెడ్డి డిక్లరేషన్ ప్రకటించిన కాంగ్రెస్..ఈ బడ్జెట్‌లో కేవలం రూ.11 వేల కోట్లు మాత్రమే కేటాయించడమేంటి?

- మధుసూదనాచారి, శాసనమండలి ప్రతిపక్ష నేత



# ఎగవేత గ్యారెంటీ



## ₹5,734cr

బడ్జెట్‌లో పౌరసరఫరాల శాఖకు కేటాయించిన బడ్జెట్ ఇది



## పర్యాటక బడ్జెట్‌లో పసలేదు

- నూతన పాలసీకి తగ్గట్టుగా లేని కేటాయింపులు
- కేవలం రూ.775 కోట్లతోనే సరిపుచ్చిన సర్కార్

హైదరాబాద్, మార్చి 19(నమస్తే తెలంగాణ): టూరిజం పాలసీ మొత్తం అక్షర గారడీగానే ఉన్నదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పర్యాటకరంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నదనడానికి ఈ బడ్జెట్ లెక్కలే నిదర్శనం. రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధి కోసం నూతన పాలసీని ఆవిష్కరించిన కాంగ్రెస్ ప్రభుత్వం.. తగిన నిధులు కేటాయించకపోవడంపై విమర్శలకు ఆస్కారం ఇచ్చింది. పర్యాటకానికి బడ్జెట్‌లో కేవలం రూ.775 కోట్లతోనే సరిపెట్టి నిర్లక్ష్యం

# బాగా తాగండి.. సర్కారును సాదండి!

## రెండో ప్రధాన ఆదాయ వనరుగా ఎక్సైజ్ శాఖ.. రూ.50 వేల కోట్ల మద్యం వ్యాపారంపై గురి

**అబ్కారీ ఆదాయం రూ.27,623 కోట్లుగా అంచనా.. గత ఏడాది కంటే రూ.2,006 కోట్లు అధికం.. వ్యాట్ రూపంలో మరో రూ.22,570 కోట్లు**

హైదరాబాద్, మార్చి 19 (నమస్తే తెలంగాణ): 'తాగండి..! తాగి ఊగి రాష్ట్ర ఖజానా నింపండి' అన్నట్టుగా రాష్ట్ర బడ్జెట్ రూపుదిద్దుకున్నదని ఆర్థికరంగ నిపుణులు అంటున్నారు. ప్రజలను తాగుబోతులుగా మార్చటం ద్వారా ప్రభుత్వం ఆదాయాన్ని పెంచుకోవాలని చూస్తున్నదని మాజీ మంత్రి హరీశ్‌రావు చేసిన ఆరోపణలు నిజమేనని వారు అభిప్రాయపడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వచ్చే ఆర్థిక సంవత్సరంలో రెండో ప్రధాన ఆదాయ వనరుగా ఎక్సైజ్‌శాఖను పేర్కొనడం ఈ వాదనకు బలాన్ని చేకూరుస్తున్నదని అంటున్నారు. వాణిజ్యం, సేల్స్ ట్యాక్స్ ద్వారా రూ.37,463 కోట్లు వస్తుందని అంచనా వేసిన ప్రభుత్వం మద్యం విక్రయాల ద్వారా రూ.27,623 కోట్లు సేకరించాలని నిర్ణయించినట్టు బడ్జెట్ పద్దుల్లో ప్రతిపాదించింది. మిగిలిన ఆదాయ మార్గాలన్నీ ఈ రెండింటి కన్నా తక్కువగా ఉండటం గమనార్హం. గత ఏడాదితో పోలిస్తే రూ. 2006 కోట్లను అధికంగా మద్యం అమ్మకా ద్వారా పొందాలని నిర్ణయించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వంతో సరిపోల్చుకుంటే రూ.7,325 కోట్లు అదనంగా ఉందని ఆర్థిక రంగ నిపుణులు లెక్కలు కట్టి చెప్తున్నారు.


శాసనసభలో భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రాష్ట్ర ఆదాయ మార్గాలను వెల్లడించారు. రాష్ట్ర బడ్జెట్‌లో17 శాతం ఎక్సైజ్ రాబడి ద్వారానే సమకూరే విధంగా అంచనాలు రూపొందించినట్టు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. బార్లు, మద్యం ఏ4 దుకాణాల లైసెన్స్ ఫీజులు, ఎక్సైజ్ డ్యూటీ కలిపి ఎక్సైజ్ రెవెన్యూగా పరిగణిస్తారు. మద్యం బ్రాండ్‌ను బట్టి ఎక్సైజ్ పన్ను ఉంటుంది. మద్యం బేసిక్ ధర మీద 70 శాతం నుంచి 120 శాతం వరకు ఎక్సైజ్ పన్ను విధిస్తారు. విదేశీ మద్యమైతే ఈ సుంకం 150 శాతం లేదా అంతకన్నా అధికంగా ఉంటుంది. లిక్కర్ ధరల పెంపు, వైన్స్, బార్ల సంఖ్యను పెంచడం, మద్యం అమ్మకాలను పెంచటం, రాష్ట్రంలో కొత్త మద్యం కంపెనీలకు అనుమతులు ఇవ్వటం ద్వారా ఎక్సైజ్ ఆదాయాన్ని పొందే విధంగా బడ్జెట్ ప్రతిపాదనలు ఉన్నట్టు అధికారులు చెప్తున్నారు.


**వ్యాట్‌ను చేర్చిన తరువాత వచ్చే ఆదాయం (రూ.కోట్లలో)**


| సంవత్సరం | ఎక్సైజ్ రెవెన్యూ | వ్యాట్ |
|---|---|---|
| 2022-23 | 18,470 | 14,174 |
| 2023-24 | 20,298 | 14,579 |
| 2024-25 | 25,617 | 18,579 |
| 2025-26 | 27,623 | 22,570 (అంచనా) |


### వ్యాట్ బాదుడు మరో 22 వేల కోట్లు

ఎక్సైజ్ శాఖ నుంచి మద్యం సీసాలు తెలంగాణ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్(టీజీబీసీఎల్) ఆధీనంలోకి వస్తాయి. టీజీబీసీఎల్ 80 శాతం వ్యాట్ విధించి దుకాణాలు, బార్లకు విక్రయిస్తుంది. వ్యాట్ ద్వారా ఈ ఏడాది రూ.22,570 వేల కోట్ల ఆదాయాన్ని సమకూర్చుకోవాలని టీఎస్‌బీసీఎల్ అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేసి పెట్టుకున్నారు. ఎక్సైజ్ రెవెన్యూ, వ్యాట్‌ను కలిపి మద్యం అమ్మకపు ఆదాయంగా గుర్తిస్తామని టీఎస్‌బీసీఎల్ అధికారులు చెప్తున్నారు. ఈ లెక్కన మద్యం వ్యాపార టార్గెట్‌ను రూ.50 వేల కోట్లుగా నిర్దేశించినట్టేనని వారు చెప్తున్నారు. 2023-24 తెలంగాణలో ఒక్కో వ్యక్తి సగటున మద్యం కోసం రూ.897 చొప్పున ఖర్చు చేసేవారని, గత ఏడాది అది సగటు రూ.1,623కు పెరిగిందని, వచ్చే ఏడాది ఈ సగటు రూ.2,956కు పెంచితే తప్ప ప్రభుత్వం పెట్టిన టార్గెట్‌ను అందుకోవటం సాధ్యం కాదని ఎక్సైజ్ అధికారి ఒకరు విశ్లేషించారు.






# నేతన్నకు బీమా లేదు.. ధీమా లేదు!

- లక్షకు ఒక్క రూపాయి ఎక్కువైనా రుణమాఫీ లేదు
- పరికరాలకు 90% సబ్సిడీ లేదు.. మహిళలకు 2 చీరలు లేవు



హైదరాబాద్, మార్చి 19 (నమస్తే తెలంగాణ): చేనేత, పవర్‌లూమ్ కార్మికులను ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. బడ్జెట్‌లో రూ.2వేల కోట్లు కేటాయిస్తామని హామీ ఇచ్చి.. చివరకు రూ.371 కోట్లు మాత్రమే ప్రతిపాదించింది. దీంతో రాష్ట్రంలో హ్యాండ్‌లూమ్ (చేనేత), పవర్‌లూమ్ కార్మికులు కాంగ్రెస్ సర్కారుపై ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. చేనేత, పవర్‌లూమ్ కార్మికులకు బీమా అమలు గురించి బడ్జెట్‌లో ప్రస్తావించకపోవడంతో ఆయా కార్మికులు సర్కారుపై ధీమా కోల్పోయారు. బీమా నిర్వహణ ఖర్చుల కోసం కేవలం రూ.15 లక్షలు కేటాయించి చేతులు దులుపుకొన్నదని హ్యాండ్‌లూమ్, పవర్‌లూమ్ కార్మికుల సంఘం నాయకులు చెరుకుస్వామి, కూరపాటి రమేశ్ ఆవేదన వ్యక్తంచేశారు. చేనేత కార్మికులకు రుణమాఫీ విషయంలోనూ స్పష్టత ఇవ్వలేదు. పైగా లక్షకు రూపాయి ఎక్కువైనా చేనేత రుణమాఫీ చేసేది లేదని ప్రభుత్వం ప్రకటించింది. ఉపాధిలేక రాష్ట్రంలో ఇప్పటివరకు 36 మంది నేత కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. వేలాదిమంది కార్మికులు ఉపాధి లేక కుటుంబాలను వదిలి వలస పోయారు. ఇలాంటి దుర్భర పరిస్థితిలోనూ బడ్జెట్‌లో నిధులు కేటాయించలేదని కార్మికులు విమర్శిస్తున్నారు. ఇచ్చిన హామీలను అమలుచేయాలని, బడ్జెట్ కేటాయింపుల్లో ప్రభుత్వ నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని కార్మిక సంఘాలు




## శాఖలవారీగా కేటాయింపులు

**2025-26 బడ్జెట్ అంకెల్లో (రూ. ల్లో)...**

| | |
|---|---|
| మొత్తం బడ్జెట్ | 3,04,965 కోట్లు |
| రెవెన్యూ వ్యయం | 2,26,982 కోట్లు |
| మూలధన వ్యయం | 36,504 కోట్లు |
| వ్యవసాయ శాఖ | 24,439 కోట్లు |
| పశుసంవర్ధక శాఖ | 1,674 కోట్లు |
| పౌరసరఫరాల శాఖ | 5,734 కోట్లు |
| విద్యాశాఖ | 23,108 కోట్లు |
| మహిళా, శిశుసంక్షేమ శాఖ | 2,862 కోట్లు |
| ఎస్సీ సంక్షేమం | 40,232 కోట్లు |
| ఎస్టీ సంక్షేమం | 17,169 కోట్లు |
| బీసీ సంక్షేమం | 11,405 కోట్లు |
| మైనార్టీ సంక్షేమం | 3,591 కోట్లు |
| ఐటీ శాఖ | 7,704 కోట్లు |
| వైద్యారోగ్య శాఖ | 12,393 కోట్లు |
| విద్యుత్తు శాఖ | 21,221 కోట్లు |
| హైదరాబాద్ నగరాభివృద్ధి | 150 కోట్లు |
| మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ | 17,677 కోట్లు |
| నీటిపారుదల శాఖ | 23,373 కోట్లు |
| రోడ్లు, భవనాల శాఖ | 5,907 కోట్లు |
| పర్యాటక శాఖ | 775 కోట్లు |
| క్రీడా శాఖ | 465 కోట్లు |
| అటవీ, పర్యావరణ శాఖ | 1,023 కోట్లు |
| దేవాదాయ శాఖ | 190 కోట్లు |
| హోంశాఖ | 10,188 కోట్లు |

# ఆరోగ్యానికి మొండి 'చెయ్యి'

- ప్రభుత్వానికి పట్టని నేషనల్ హెల్త్ పాలసీ-2017
- బడ్జెట్‌లో 8శాతం నిధుల నిబంధనకు పాతర



హైదరాబాద్, మార్చి 19 (నమస్తే తెలంగాణ): ఆరోగ్యశాఖకు నిధుల కేటాయింపులో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించింది. నేషనల్ హెల్త్ పాలసీ-2017 ప్రకారం మొత్తం బడ్జెట్‌లో 8శాతం నిధులు కేటాయించాల్సి ఉన్నప్పటికీ 4 శాతం నిధులే కేటాయించింది. ఆరోగ్యశాఖకు కేవలం రూ.12,393 కోట్లు బడ్జెట్ కేటాయించింది. నిర్వహణకు రూ.5667 కోట్లు, పథకాలకు రూ.6,726 కోట్లుగా పేర్కొంది. కేసీఆర్ హయాంలో నగరానికి నలువైపులా నిర్మాణం చేపట్టిన టిమ్స్‌ల కోసం తాజా బడ్జెట్‌లో రూ.837 కోట్లను మాత్రమే కేటాయించింది. వరంగల్‌లో కేసీఆర్ చేపట్టిన భారీ దవాఖానకు అరకొర నిధులతో సరిపెట్టింది. ఈ ఏడాది జూన్ 2 వరకు పెండింగ్‌లో ఉన్న దవాఖానల నిర్మాణాన్ని పూర్తి చేస్తామని పేర్కొన్నప్పటికీ బడ్జెట్‌లో ఆ మేరకు నిధులు కేటాయించలేదు. ప్రాథమిక వైద్యానికి బడ్జెట్‌లో మాత్రం నిధులు కేటాయించలేదు. బడ్జెట్‌లో భారీగా నిధులు కేటాయించకపోవడంతో ప్రాథమికఆరోగ్య కేంద్రాలు(పీహెచ్‌సీలు), కమ్యూనిటీ హెల్త్ సెంటర్(సీహెచ్‌సీ)లేనట్టేనని తెలుస్తున్నది.

### కేసీఆర్ స్కీమ్స్ కొనసాగింపు ఊసేలేదు

కేసీఆర్ హయాంలో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కేసీఆర్ కిట్ పేరును మార్చి పథకాన్ని కంటిన్యూ చేయాలని భావించిన కాంగ్రెస్ ప్రభుత్వం, బడ్జెట్‌లో ఆ స్కీమ్ ప్రస్తావన తీయలేదు. దీంతో పాటు గర్భిణులకు పౌష్టికాహారం అందించడమే లక్ష్యంగా కేసీఆర్ ప్రవేశపెట్టిన న్యూట్రిషన్ కిట్స్‌కు నిధులు కేటాయించలేదు. ప్రభుత్వ దవాఖానలో ప్రసవమైతే ఆడ బిడ్డ పుడితే రూ.13 వేలు, మగబిడ్డ పుడితే రూ.12 వేల ఆర్థిక సాయాన్ని బీఆర్‌ఎస్ హయాంలో అందించేవారు. దీంతో ప్రభుత్వ దవాఖానల్లో ప్రసవాల సంఖ్య భారీగా పెరిగింది. దీంతో పాటు అమ్మఒడి వాహనాల నిర్వహణకు కూడా బడ్జెట్‌లో నిధులు కేటాయించలేదు. కేసీఆర్‌పై కక్షకట్టి, ఆరోగ్యశాఖలో ప్రజలకు ఉపయోగపడే చాలా సంక్షేమ పథకాలకు కాంగ్రెస్ ప్రభుత్వం మంగళం పాడిందనే అభిప్రాయం

# సాగుకు 9328 కోట్ల తగ్గింపు

- వ్యవసాయానికి కోత.. అన్నదాతకు వాత
- రుణమాఫీకి పైసా కూడా కేటాయించని సర్కారు
- రైతుల రుణమాఫీకి రేవంత్ ప్రభుత్వం రిక్తహస్తం
- 16.65 లక్షల మందికి రూ.10,384 కోట్లు బాకీ

**నమ్మించి నట్టేట ముంచారని అన్నదాతల ఆవేదన**

హైదరాబాద్, మార్చి 19(నమస్తే తెలంగాణ): రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేసేందుకు రూ.31వేల కోట్లు సమీకరిస్తున్నాం అని గత బడ్జెట్ ప్రసంగంలో డిప్యూటీ సీఎం, ఆర్థికమంత్రి భట్టి విక్రమార్క చెప్పుకొచ్చారు. 'రైతన్నలకు ఇచ్చిన మాటకు కట్టుబడి మా ప్రభుత్వం వారిని రుణ విముక్తులను చేసింది. వారికి రూ.2 లక్షల లోపు రుణాలను మాఫీ చేసింది.' తాజా బడ్జెట్ ప్రసంగంలో భట్టివిక్రమార్క. మంత్రి ఒక్కరే కానీ ఏడాదిలోనే మాట మారింది. రూ. 2 లక్షలకు పైగా రుణం గల రైతులు.. ఆపై రుణాన్ని బ్యాంకుల్లో ఎప్పుడు చెల్లిస్తే ఆ మరుక్షణమే ప్రభుత్వం తరుపున రూ. 2 లక్షలు వారి ఖాతాలో జమ చేస్తాం' పలు సందర్భాల్లో సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు. ఈ విధంగా రుణమాఫీ అయిపోయిందని చెప్తూ ప్రభుత్వం తాజా బడ్జెట్‌లో పైసా కూడా కేటాయించలేదు. రుణమాఫీపై ఇద్దరు సర్కారు పెద్దలు మాట తప్పారని విమర్శలు వినిపిస్తున్నాయి. రుణమాఫీకి కాంగ్రెస్ సర్కారు రాంరాం చెప్పిందని, పెద్ద ధోకా ఇచ్చిందని రైతులు మండిపడుతున్నారు.

### కట్టాల్సింది మిగిలే ఉంది!

ప్రభుత్వం హామీ మేరకు 16.35 లక్షల మంది రైతులకు ఇంకా రూ. 10,384 కోట్లు రుణమాఫీ చేయాల్సి ఉంది. కానీ బడ్జెట్‌లో మాత్రం పైసా కూడా కేటాయించలేదు. దీంతో రుణమాఫీ ఒడిసిన ముచ్చటగా తేలిపోయిందని రైతులు చెప్తున్నారు. రూ.2 లక్షలకుపైగా రుణాలు కలిగిన రైతులు అలాగే ఉండిపోగా రూ.2 లక్షలలోపు రుణాలు కలిగిన రైతులు కూడా చాలామంది మిగిలిపోయారు. రూ.2 లక్షల వరకు రుణాలు కలిగిన 42 లక్షల మంది రైతులకు రూ.31వేల కోట్ల రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. గత బడ్జెట్ ప్రసంగంలోనూ ఈ అంశాన్ని పేర్కొన్నారు. గత బడ్జెట్‌లో రూ. 26వేల కోట్లు కేటాయించారు. అందులో రూ. 20,616 కోట్లు మాత్రమే మాఫీ చేశారు. మిగిలిన రుణాల సంగతి చెప్పకుండా రుణమాఫీ పూర్తయిందని చెప్తూ, ప్రభుత్వం మొండి చేయి చూపించిందని రైతులు విమర్శలు గుప్పిస్తున్నారు.

### పంటల బీమాకు ఎగనామం

ప్రభుత్వం పంటల బీమాకు ఎగనామం పెట్టే ప్రయత్నం చేస్తున్నది. బడ్జెట్‌లో తూతూ మంత్రంగా నిధులు కేటాయించింది. వాస్తవానికి పంటల బీమాకు ప్రభుత్వ, రైతుల వాటా కలిపితే ఏడాదికి రూ.3వేల కోట్ల వరకు నిధులు అవసరమవుతాయి. కానీ ప్రభుత్వం బడ్జెట్‌లో రూ. 981 కోట్లు మాత్రమే కేటాయించి రూ. 2019 కోట్లకు కోత పెట్టింది.

### యాంత్రీకరణకు అంతంతే

బడ్జెట్‌లో వ్యవసాయ యాంత్రీకరణ కోసం కేవలం రూ.54 కోట్లు కేటాయించింది. ఈ కాస్త మొత్తంతో రైతులకు యంత్రాలేం సరఫరా చేస్తారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**సాగుకు సున్నం పెట్టిన సర్కారు**

| పథకం | అవసరం | కేటాయింపులు |
|---|---|---|
| రుణమాఫీ | 10,384 | సున్నా |
| పంటల బీమా | 3000 | 981 |
| సన్నాలకు బోనస్ | 4400 | 1800 |
| రైతు కూలీలకు | 3000 | 600 |
| పంటల కొనుగోళ్లు | 2000 | సున్నా |
| గొర్రెల పంపిణీ | -- | సున్నా |
| చేపల పంపిణీ | 100 | సున్నా |



**వ్యవసాయ, అనుబంధ రంగాలకు కేటాయించిన నిధులు** (నిధులు రూ.కోట్లలో)

| విభాగం | నిరుడు | ఇప్పుడు | తేడా |
|---|---|---|---|
| వ్యవసాయం, కోఆపరేషన్ | 49,383 | 24,439 | - 23383 |
| పశు సంవర్ధక, మత్స్యశాఖ | 1,980 | 1674 | - 306 |

### పంటల కొనుగోళ్లకు నిధులు సున్నా

రైతులు పండించిన పంట మొత్తాన్ని కొనుగోలు చేస్తామంటూ ప్రకటించిన కాంగ్రెస్ సర్కారు బడ్జెట్‌లో మాత్రం నిధులు కేటాయించలేదు. ప్రభుత్వం నుంచి మార్క్‌ఫెడ్ ద్వారా కందులు, మక్కలు, జొన్నలతో పాటు ఇతర పంటలు కొనుగోలు చేయాల్సి ఉంటుంది. కానీ ఇందుకోసం సర్కారు ఒక్క రూపాయి కూడా బడ్జెట్‌లో పెట్టకపోవడంపై రైతులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు.

### రైతుకూలీలకు రూ.2,400 కోట్లు కోత

భూమిలేని కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఏడాదికి రూ.12వేలు ఇస్తామని ప్రకటించిన సర్కారు మోసం చేసిందని రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. గత బడ్జెట్‌లో రూ. 1800 ఓట్లు కేటాయించగా ఈ బడ్జెట్‌లో కేవలం రూ.600 కోట్లతో సరిపెట్టిందని మండిపడుతున్నారు. భూమిలేని రైతు కూలీలు 25 లక్షల మంది ఉన్నట్టు అంచనా. వీరికి ఏడాదికి రూ.12వేల చొప్పున ఇవ్వాలంటే రూ. 3వేల కోట్ల నిదులు అవసరం. కానీ ప్రభుత్వం మాత్రం రూ. 600 కోట్లు పెట్టి కూలీలకు మొండి చెయ్యి చూపించిందని రైతు సంఘాల నేతలు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు.

### సన్నాల రైతులకు సర్కారు సున్నం

సన్నాలు పండించే రైతులకు రూ.500 బోనస్ ఇస్తామని రైతులకు హామీ ఇచ్చిన సర్కారు ఇప్పుడు సున్నం పెట్టే ప్రయత్నం చేస్తున్నదనే విమర్శలు వినిపిస్తున్నాయి. మొన్నటి వానకాలం సీజన్‌లో 40 లక్షల ఎకరాల్లో సన్నాలు ఉత్పత్తి అయినట్లు డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క తెలిపారు. ఈ లెక్కన ఒక్క సీజన్‌లోనే 88 లక్షల టన్నుల సన్నాలు ఉత్పత్తి అవుతాయి. ఒక్క సీజన్‌లో టన్నుకు రూ. 5వేల చొప్పున బోనస్ ఇస్తే రూ.4,400 కోట్లు అవసరం అవుతాయి. కానీ ప్రభుత్వం కేవలం రూ. 1,800 కోట్లు నిదులు కేటాయించి చేతులు దులిపేసుకున్నదని అన్నదాతలు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు.

### గొర్రెలు, చేపల పంపిణీ బంద్

**మత్స్యకారులు,** గొల్ల కురుమల జీవితాల్లో ఆర్థిక భరోసా కల్పించాలనే సంకల్పంతో కేసీఆర్ ప్రారంభించిన చేప పిల్లలు, గొర్రెల పంపిణీకి కాంగ్రెస్ సర్కార్ ఎగనామం పెట్టిందని ఆయా వర్గాల ప్రజలు మండిపడుతున్నారు.

### సాగుకు 9328 కోట్లు కోత

వ్యవసాయ శాఖకు భారీగా కోత పెట్టింది. నిరుడు రూ. 49,383 కోట్లు కేటాయించగా ఈ ఏడాది కేవలం రూ. 24,439 కోట్లు కేటాయించింది. నిరుడు రుణమాఫీకి కేటాయించిన రూ. 26వేల కోట్లు తీసేస్తే, వ్యవసాయానికి కేటాయించిన నిధులు నికరంగా రూ. 23,383 కోట్లు మాత్రమే. ఈ ఏడాది బడ్జెట్‌లో రుణమాఫీకి రూ. 10,384 కోట్లు కేటాయించాల్సి ఉండే. ఇది కలిపితే తాజా బడ్జెట్ రూ. 33,767 కోట్లుగా ఉండాలి. కానీ ప్రభుత్వం రూ. 24,439 కోట్లు కేటాయించింది. తద్వారా వ్యవసాయశాఖకు రూ. 9328 కోట్లు కోత పెట్టినట్టయింది. ఇక పశుసంవర్ధక, మత్స్యశాఖలకు బడ్జెట్‌లో

# ప్రైవేటు భాగస్వామ్యంతో రోడ్లు

**17,000 కిలోమీటర్ల మేర ప్రణాళికలు.. 28,000 కోట్లు అంచాన వ్యయం**

**ఉప ముఖ్యమంత్రి భట్టి వెల్లడి.. రోడ్లకు రూ.5907 కోట్ల కేటాయింపు**

హైదరాబాద్, మార్చి 19(నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో ఇకపై గ్రామీణ రోడ్లపై కూడా టోల్ ట్యాక్స్ విధించనున్నారా? అంటే అవుననే సమాధానం వస్తున్నది. ప్రభుత్వ చర్యలు అందుకు ఊతమిస్తున్నాయి. రూ.28 వేల కోట్లతో హ్యామ్ విధానంలో 17 వేల కిలోమీటర్ల మేర గ్రామీణ రోడ్లను అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు బుధవారం బడ్జెట్ ప్రసంగంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు. ప్రైవేటు భాగస్వామ్యంతో కూడిన హ్యామ్ (హైబ్రిడ్ యాన్యుటీ మోడ్- హెచ్‌ఏఎం) విధానంలో అభివృద్ధి చేసే రోడ్లపై టోల్ ట్యాక్స్ వసూలు చేసుకునే వెసులుబాటు ఉండటం గమనార్హం.

### పీపీపీ విధానంలో...

పబ్లిక్, ప్రైవేట్ భాగస్వామ్యం(పీపీపీ) పద్ధతిలో రోడ్ల పనులు చేపట్టే విధానమే హ్యామ్. ఈ విధానంలో ప్రాజెక్టు వ్యయంలో 40 శాతం మొత్తాన్ని ఐదేండ్లలో ఏటా కొంత చొప్పున గ్రాంటు రూపంలో ప్రభుత్వం అందించనుండగా.. మిగిలిన 60శాతం నిధులను సంబంధిత ఏజెన్సీలు రుణం రూపంలోనో లేక ఈక్విటీ రూపంలో సమకూర్చుకోవాల్సి ఉంటుంది. అనంతరం వారు పెట్టిన పెట్టుబడి వడ్డీతోపాటు ఏటా ప్రభుత్వం తిరిగి చెల్లిస్తుంది. లేనిపక్షంలో టోల్ విధానంలో వసూలు చేసుకోవాల్సి ఉంటుంది. 15 ఏండ్లపాటు నిర్వహణ ఖర్చులు ప్రభుత్వమే భరించాల్సి ఉంటుంది. ప్రభుత్వం వచ్చే ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రంలో



రోడ్లు, భవనాల అభివృద్ధికి బడ్జెట్‌లో రూ.5,907కోట్లు కేటాయించింది.

### ట్రిపుల్ ఆర్‌కు మొండిచేయి

రీజినల్ రింగురోడ్డు(ట్రిపుల్‌ఆర్) ప్రాజెక్టుకు బడ్జెట్‌లో మొండిచేయి ఎదురైంది. సుమారు రూ.35 వేల కోట్ల అంచనాతో ఎన్‌హెచ్‌ఏఐ ఆధ్వర్యంలో ఈ ప్రాజెక్టును చేపడుతున్నప్పటికీ కేంద్రంతో చేసుకున్న ఒప్పందం ప్రకారం భూసేకరణ వ్యయంలో రాష్ట్ర ప్రభుత్వం సగం భరించాల్సి ఉంది. రోడ్డు ఉత్తర భాగం నిర్మాణానికి టెండర్ల ప్రక్రియతోపాటు భూసేకరణ పనులు కొనసాగుతుండగా, దక్షిణ భాగం రోడ్డు నిర్మాణానికి డీపీఆర్ తయారీ కోసం రాష్ట్ర ప్రభుత్వం టెండర్లు పిలిచింది. మొత్తం రెండు భాగాలకు భూసేకరణ కోసం దాదాపు రూ. 10 వేల కోట్లు ఖర్చవుతుందని అంచనా. అయితే కనీసం ఉత్తర భాగానికి భూసేకరణ కోసం కూడా ప్రభుత్వం బడ్జెట్‌లో నిధులు కేటాయిం-

### నిధులు కేటాయింపులు ఇలా...

గతేడాదితో పోల్చుకుంటే రోడ్లు, భవనాల శాఖకు 2025-26 బడ్జెట్‌లో కేటాయింపులు స్వల్పంగా పెంచారు. గత 2024-25 బడ్జెట్‌లో ఆర్‌అండ్‌బీకి రూ.5,790 కోట్లు కేటాయించగా, ఈ ఏడాది రూ.5,907 కోట్లు కేటాయించారు.